# గడ్డి పరకలు



కందుకూరి రమేష్ బాబు

కందుకూరి రమేష్ బాబు

# గడ్డిపరకలు

కందుకూరి రమేష్ బాబు

# గడ్డిపరకలు

సామాన్యశాస్త్రం

ఐదో పుస్తకం

**గడ్డిపరకలు**
సామాన్యశాస్త్రం ప్రచురణ–5
రచనాకాలం: జనవరి, 2006
తొలి ముద్రణ: మే, 2006
ద్వితీయ ముద్రణ: ఆగష్టు, 2007

ప్రచురణ: వలిగి ప్రభాకర్, అధ్యక్షులు,
ఎరుకల హక్కుల పోరాట సమితి, ఆంధ్ర ప్రదేశ్.

రచన: కందుకూరి రమేష్ బాబు ©
సంపాదక సహకారం: కాసుల ప్రతాపరెడ్డి, బి.సుమబాల
పేజ్ లే–ఔట్ : చింతకుంట సల్వారెడ్డి

వెల : వ్యక్తుల కోసం రూ. 10/–
సంస్థలు, కార్యాలయాలు, లైబ్రరీలకి రూ. 50/–
విదేశాలకి : $10

పుస్తకాలు అన్ని ప్రధాన పుస్తక కేంద్రాల్లో లభిస్తాయి.
ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, విద్యానగర్, హైదరాబాద్.

Life is like a novel.
It is filled with suspense.
You have no idea what is going to
happen untill you turn the page.

-Otto Schechtel,
father of the novelist, Sidney Sheldon.

# 1

మసనోబు ఫుకుఓకా.

దక్షిణ జపానులోని షికోకు దీవిలోని ఓ చిన్న గ్రామీణుడు.

మైక్రో బయాలజీలో నిపుణుడు.

తెగుళ్ల నిపుణుడు.

యోకోహామాలో కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశాడు.

జీవితం సాఫీగా, ఖుషీగా గడిచిపోతుందని అనుకుంటున్న సమయంలో అతడిని ఎన్నో ప్రశ్నలు పీడించాయి.

ఇరవై ఐదేళ్ల ప్రాయంలో అతడు ఓ మెరుపు, ఓ అదురుపాటు, ఓ చిన్న అనుభవానికి లోనయ్యాడు.

ఆ అనుభవం అతడి జీవితాన్నంతా మార్చివేసింది.

దీన్ని గురించి చెప్పడానికేమీ లేదు. కానీ, చెప్పాలంటే ఇలా ఉంటుంది:

మానవాళికి అసలు ఏమీ తెలియదు. దేనికయినా గానీ దానంతట దానికి ఏ విలువా ఉండదు. ప్రతి చర్యా వ్యర్థం, అనవసర శ్రమ.

ఈ మాటలు మీకు విపరీతంగా అనిపించవచ్చు. కానీ, ఈ సంగతి అర్థమయ్యాక అతడు ఏమీ చెయ్యనవసరంలేని వ్యవసాయ విధానాన్ని గ్రహించాడు.

ఏమీ చెయ్యనవసరంలేని వ్యవసాయ విధానం.

ప్రకృతిని సాధ్యమయినంత వరకూ అనుసరిస్తూ ఎరువులు, పురుగు మందులు, కలుపు నాశిని మందులు, యంత్రాలూ, ఇవేవీ అవసరం లేకుండా అతడు ఒక వ్యవసాయ విధానాన్ని రూపొందించాడు. ఇదే ఏమీ చేయనవసరంలేని వ్యవసాయ విధానం.

దున్నడం అసలే అవసరం లేని వ్యవసాయ విధానం.

అతడు అవలంభించిన పద్ధతివల్ల నేల ఏ యేటికాయేడు సారవంతం అవుతూ వచ్చింది.

జపానులో మరే ప్రాంతానికి తీసిపోని దిగుబడులు సాధిస్తున్న ఈ పెద్ద మనిషి 1975లో తన అనుభవసారాన్ని one-straw revolution పేరిట ఒక పుస్తకంగా ముద్రించాడు.

ఆ పుస్తకాన్ని తొలిసారిగా టింబక్టు కలెక్టివ్ వారు 1990లో తెలుగులోకి తేగా హైదరాబాద్ బుక్ ట్రస్టువారు 2001లో పునర్ముద్రించారు. ఆ పుస్తకం **గడ్డి పరకతో విప్లవం** పేరుతో లభ్యమవుతున్నది. ఇందులో ఫుకుఓకా చెప్పిన ఈ మాటలే ఈ పుస్తకానికి ఉపోద్ఘాతం:

> *నా విధానం విరుద్ధమైంది. పనిభారం పెంచడం కాక తగ్గించి, ఆనందాన్నిచ్చే విధానాన్ని నేను ఎంచుకున్నాను.*
>
> *ఇది చేయాలి, అది చేయాలి, అని కాకుండా, ఇది చేయకపోతే ఎలా ఉంటుంది? అది చేయకపోతే ఎలా ఉంటుంది? అన్నది నా ఆలోచనా విధానం. ఆ విధానాన్ని అనుసరిస్తూ పొలాన్ని దున్నే అవసరంలేదని, ఎరువులు వేయనవసరం లేదని, పెంటపోగు చేయనవసరం లేదని, పురుగుల మందులు చల్లనవసరం లేదని నేను కనుగొన్నాను.*
>
> *నిజానికి, మానవుని చర్యలవల్ల ప్రకృతి సమతూకం తీవ్రంగా దెబ్బతిన్నది. అందుకే భూమి మానవుని చర్యలమీద ఆధార పడసాగింది. అందుకే మందుల అవసరం ఏర్పడింది. ఈ విమర్శ కేవలం వ్యవసాయానికే కాక సమాజంలో ఇతర అంశాలకూ వర్తిస్తుంది. అనారోగ్యకరమైన వాతావరణాన్ని మానవులు సృష్టించిన తర్వాతే మందులు అవసరమయ్యాయి. డాక్టర్లు అవసరమయ్యారు. బడికి వెళ్లి చదువుకోవటానికి సామాజికపరంగా ఏ విలువా ఉండదు. విద్యావంతులైతేగానీ బతకలేని పరిస్థితులు సృష్టించిన తర్వాతే దీని అవసరం ఏర్పడిందని నేనంటాను.*

*మానవ సమాజం ప్రకృతినుంచి ఎంతగా దూరమయితే అంతగా బడి అవసరం ఏర్పడుతుంది. బడికి వెళ్లి చదువుకోవటానికి ప్రకృతిలో ఎటువంటి ఉపయోగం లేదు.*

*నేను పండ్లతోటలో మొట్టమొదట చేసిన పొరబాటే పిల్లల్ని పెంచడంలో చాలామంది తల్లిదండ్రులు చేస్తుంటారు. ఉదాహరణకు చెట్ల కొమ్మలు కత్తిరించడం ఎంత అనవసరమో, పిల్లలకు సంగీతం నేర్పించడం కూడా అంతే అనవసరం.*

*చెట్టునుంచి కొత్తగా తొడుగుతున్న ఒక చిగురు మొగ్గను కత్తిరిస్తే చాలు. సరిచేయలేనంతటి గందరగోళం ఏర్పడుతుంది. సహజంగా పెరుగుతున్నప్పుడు చెట్లు ఒక నిర్దిష్ట ఆకారాన్ని తీసుకుంటాయి. కొమ్మలన్నీ చక్కగా పరుచుకుని ఆకులన్నిటికీ ఎండ పొడ తగులుతుంది. ఈ క్రమాన్ని చెడగొట్టినప్పుడు కొమ్మలు ఒకదానితో ఒకటి పోటీపడి చిక్కుపడతాయి. ఎండ పొడ తగలని ఆకులు వడలిపోతాయి. పురుగుల తాకిడీ ఎక్కువవుతుంది. ఆ సంవత్సరం కొమ్మలు కత్తిరించకపోతే మరిన్ని కొమ్మలు ఎండిపోతాయి.*

ఇట్లా సాగుతుంది, ఆయన అనుభవసారం.

మరోచోట మరొక్కమాట అంటాడు:

*కొన్ని సంవత్సరాల నాటి మాట. ఓ రోజు ఉదయం ఒక వ్యక్తి కంగారుగా ఇంటికి వచ్చి పొలాలమీద పట్టువల ఏమైనా కప్పావా? అని అడిగాడు. అతడు అంటున్నది ఏమిటో అర్థంకాక అసలు విషయం తెలుసుకుందామని నేను కూడా హడావిడిగా పొలానికి వెళ్లాను.*

*అంతకుముందు రోజే వరికోత పూర్తయింది. వరిమొళ్లమీదా, గడ్డిమీదా పట్టువల మాదిరి సాలీడు గూళ్లు పరుచుకుని ఉన్నాయి. ఉదయపు మంచులో ఆ గూళ్లు కదులుతూ, మెరుస్తూ వింత అనుభూతిని కలిగించాయి.*

*ఎన్ని సంవత్సరాలకో ఒకసారి గానీ ఇలా జరగదు. ఈ గూళ్లు ఒకటి రెండు రోజులకు మించి వుండవు. జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రతి చదరపు అంగుళంలోనూ ఎన్నో సాలీళ్లు కనపడతాయి. ఒకదానికి ఇంకోదానికి మధ్య ఖాళీ లేనంత వత్తుగా ఇవి వుంటాయి. ఒక*

*పావు ఎకరంలో కొన్ని వందల వేల సాలీళ్లు వుండవచ్చు. ఒకటి రెండు రోజుల్లో సాలీడు గూళ్లు సన్నటి దారాలుగా మారి ఎగరడానికి సిద్ధంగా ఉన్న పిట్టలమల్లే ఉంటాయి. ఒక్క దారపు పోగుకు అయిదారు సాలీళ్లు వేలాడుతుంటాయి. దారాలతో పాటు సాలీళ్లు కూడా ఆకాశంలోకి ఎగిరిపోతాయి. ఇవి చూడటానికి గాలిలో ఎగురుతున్న జిల్లేడు విత్తనాల మాదిరి ఉంటాయి.*

*ఇదంతా ఒక అద్భుతమైన దృశ్య రూపకంలాగా వుంటుంది. ఇది చూస్తే సమావేశానికి కవులూ, నాటకకర్తలూ కూడా వచ్చి తీరాలని మీరు అంటారు.*

*ఇక, ఈ పొలంలో రసాయనాలు ఉపయోగించారా? అంతే, చిటికలో ఇదంతా మాయమవుతుంది.*

*చిటికలో ఇవన్నీ మాయమవుతాయి.*

*కాబట్టి మందులను ఉపయోగించటం అన్నది ఒక్క కీటక శాస్త్ర నిపుణుల సమస్య మాత్రమే కాదు. పొలాల్లో పురుగుల మందులను వాడవచ్చా లేదా? సేంద్రియ ఎరువుల ప్రభావమైనా సరే పొలంలో ఎలా వుంటుంది? ఇటువంటి విషయాలు తేల్చటానికి తత్వవేత్తలు, మత గురువులు, కళాకారులు, కవులు కూడా సహాయం చేయాలి.*

పొలం గురించి, వ్యవసాయం గురించి ఫుకుఓకా చెప్పిన ఈ విషయాలు ఇతర రంగాలకూ వర్తిస్తాయనుకుంటాను. ముఖ్యంగా నేర్చుకోవడం కంటే వదిలించుకోవాల్సిన అంశాలను ఆయన గట్టిగా అర్థం చేయిస్తాడు.

వ్యవసాయానికీ, జీవితానికీ, సంస్కృతికీ మధ్య ఉన్న విడదీయరాని సంబంధం గురించి అతడు చెప్పే ప్రతి విషయం సంక్లిష్టమైన జీవితం గురించి, సంక్షోభంలో పడిన జీవితాల గురించి చెబుతున్నట్టే ఉంటుంది.

ఈ పుస్తకంలో మీకు ఎదురయ్యే వ్యక్తులు ఏదైనా సంకటస్థితిలో చిక్కుకోగానే వారి సమస్యను అర్థం చేసుకోవడానికి చేసే ప్రయత్నంలో ఫుకుఓకా మనకు సహకరిస్తాడు.

వారు చేసే ప్రయత్నాలకన్నా, ప్రకృతికి దగ్గరగా ఉండే ఏమీ చేయనవసరంలేని విధానం మరింత ఉపయోగంగా ఉంటుందనే భావనతో నేనతడ్ని ఆశ్రయించాను. ఈ ఉపోద్ఘాతమంతా అందుకే.

ఇతడు ఇక్కడే కాదు, అక్కడక్కడా తటస్థపడుతుంటాడు.

ఇక, పుస్తకంలోకి ఆహ్వానం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=106**